

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 2 జూన్ 2025

పేజీలు 9


# దొంగతనం చేస్తాం... దమ్ముంటే పట్టుకోండి





- అధికారులకు గ్రావెల్ దొంగల సవాల్
- వి.కోట, కీలపల్లి, ముద్దిమడుగు, దాసార్లపల్లి, పత్రపల్లి రాయప్ప చెరువులో విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు
- కోట్ల రూపాయల సంపద అక్రమార్కుల పాలు
- కళ్ళుండి చూడం.. చెవులు ఉండి వినం
- ఇది అధికారుల తీరు
- ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా దోపిడి దొంగల వ్యవహారం

కాసులకు కక్కుర్తి పడ్డధికారులు... ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్న పట్టించుకోని వ్యవస్థలు కళ్ళుండి చూడలేని స్థితిలో ఉన్నారు. దీంతో ప్రకృతి సంపదను కొల్లుగొట్టే దొంగల ముఠా విచ్చలవిడిగా రెచ్చిపోతుంది... సర్కారు ఖజానాకు గండికొట్టి సొంత ఖజానా నింపుకుంటున్నారు.. ఇది ఎక్కడి దోపిడి అని ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న దోపిడీ చేస్తాం.. దమ్ముంటే అడ్డుకోండంటూ ఆ దొంగల ముఠా అటు అధికారులు, ఇటు ప్రజలకు సవాళ్లు విసురుతూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారు.. చెరువుల్లో విలువైన గ్రావెల్ను ఆ ముఠా దర్జాగా తరలించుకోబోతున్న పట్టించుకునే వారు లేకుండా పోయారు. ఈ అక్రమాలపై పత్రికల్లో కథనాలు వస్తున్నా దోపిడీలో తగ్గేదే లేదు అంటూ గ్రావిల్ దొంగలు బరితెగింపుగా వ్యవహరి స్తున్నారు. వి.కోట మండల పరిధిలో ఈ దోపిడీ వ్యవహారం యథేచ్ఛగా సాగుతున్న తీరుపై ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ దొంగల దోపిడీ వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. గ్రావిల్ను అమ్మి కోట్లు మింగుతున్న ఈ దొంగలకు అభయమిస్తున్న వారు ఎవరంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వి.కోట, మేజర్న్యూస్


8 లో

## నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:** చిత్తూరు కలెక్టరేట్లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.9.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గంటలకు తప్పక హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీంతో పాటు నియోజకవర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.



## సహస్రశీర్ష పురుషఃనికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

**తిరుమల, మేజర్న్యూస్:** తిరుమలలో ఘనంగా భోగశ్రీనివాసమూర్తి ఆవిర్భావోత్సవం.శ్రీవారి పంచ బేరాలలో ఒకటైన భోగ శ్రీనివాసమూర్తిని తిరుమల శ్రీవారి ఆలయంలో పల్లవరాణి సామవై ప్రతిష్ఠించిన దినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక సహస్రకలశాభిషేకాన్ని టీటీడీ ఆదివారం వైభవంగా ఏకాంతంగా నిర్వహించింది. ఇందులో బాగంగా ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు శ్రీవారి ఆలయంలోని గరుడాళ్వార్ సన్నిధిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు, భోగ శ్రీనివాసమూర్తి, విష్వక్సేనులవారిని వేంచేపు చేశారు. శ్రీవారి మూలమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో కౌతుకమూర్తి అయిన మనవాళ పెరుమాళ్ను, అయనకు అభిముఖంగా విష్వక్సేనులవారిని ఆశీసులు చేశారు. తర్వాత శ్రీవారి మూలమూర్తిని భోగ శ్రీనివాసమూర్తికి కలుపుతూ దారంకట్టి అనుసంధానం చేశారు. అనగా భోగశ్రీనివాసమూర్తికి నిర్వహించే అభిషేకాధి క్రతువులు మూలమూర్తికి నిర్వహించినట్లు అవుతుంది. అనంతరం వేద పండితులు వేద పారాయణం చేయగా, అర్చకస్వాములు ఏకాంతంగా ప్రత్యేక సహస్రకల శాభిషేకం వైభవంగా నిర్వహించారు. కాగా శ్రీవారి ఆలయంలోని ఆర్జిత సేవలన్నీ యథావిధిగా జరుగుతాయి.

**చారిత్రక నేపథ్యం...** పల్లవ రాణి సామవాయి పెరుందేవి క్రీ.శ 614వ సంవత్సరంలో జ్యేష్ఠ మాసంలో 18 అంగుళాల పొడవు

మిగతా 2లో

## కోట్లు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ

- రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు ఆక్రమణ
- ఆరిమేను పాడు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం
- సుమారు దాదాపు 60 ఎకరాల ఆక్రమణ
- ఆక్రమిత భూముల్లో జామాయిల్ సాగు

**ఓజిలి, మేజర్న్యూస్:** సుమారు 60ఎకరాల్లో పచ్చ గడ్డిని మేస్తూ వస్తున్న ఆ పశువులు ఆ అదృష్టానికి దూరమయ్యాయి. అక్కడే మేస్తూ సేద తీరుతూ.. కుంటల్లో ఈదుతూ.. పశువులు పరుగులు తీసే ప్రదేశం నేడు కనుమరుగు అయింది. వివరాల్లోకి వెళితే.. ఓజిలి మండలంలోని ఆరిమేను పాడు గ్రామంలో మొలకలపాడు సర్వే నంబర్ 2లో దాదాపు 60 ఎకరాలు మేత పోరంబోకు భూములను కొంతమంది ఆక్రమించేసి భూ కబ్జాల పరంపర కొనసాగిస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు జెండా పాతేస్తున్నారు. రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను మింగేస్తున్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే మేత పోరంబోకు భూములు ఆక్రమించేసారని. ఈ భూములు స్థానికులు మేత కోసం, పశువుల మేత కోసం ఉపయోగించబడేవి. కానీ, ఈ భూములను అక్రమంగా ఆక్రమించి పశువులకు మూగ జీవాలకు ఇబ్బంది కలగజేస్తున్నారని ఆ భూములు చుట్టుపక్కల పెన్సింగ్ ఏర్పాటు చేసుకొని ఆ భూముల్లో జామాయిల్ సాగు చేస్తూ కోట్లు గడిస్తున్నారు. కొంతమంది అక్రమార్కులు ఆక్రమించిన భూముల్లో ఆక్రమణ చేయడంతో పాటు కబ్జా చేసిన స్థలానికి యథేచ్ఛగా (కంచె) నిర్మించారు. అక్కడ కొన్ని కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు ఆక్రమణ అవుతుంటే స్థానిక అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు అని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ, భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఫలితంగా ఎకరాలకు ఎకరాల ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్నాయి దాని ఫలితంగా మూగజీవాల ఆహారానికి ఎక్కడికి వెళ్లాలని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రభుత్వ భూమిని కాపాడాలి... గ్రామస్తులు...** ఆరిమేనుపాడు గ్రామంలోని సర్వే నంబర్ 2లోని మొక్కలపాడులో ఆక్రమణకు గురైన సుమారు 60 ఎకరాలు మేత పోరంబోకు భూమిని అక్రమంగా ఆక్రమించేసారని మూగజీవాలకు

మిగతా 8లో



## ఘనంగా బీసీ సెల్ అధ్యక్షులు గురేష్ జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండలం బీసీ సెల్ అధ్యక్షులు గురేష్ జన్మదినం సందర్భంగా ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పూలమాల, శాలువ వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోహన్‌రాజ్ మాట్లాడుతూ గురేష్ మరెన్నో ఉన్నతమైన జన్మదినాలు, పదవులు అదిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, శేషాద్రి నాయుడు, గిరిబాబు నాయుడు, రాంబాబు, భూపతి, దినకర్ తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ క్రీడాకారులను కలిసిన చంద్రశేఖర్ నాయుడు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నాగలాపురంలో గత 25 సంవత్సరాలుగా కబడ్డీ టోర్నమెంట్‌లను నిర్వాహిస్తూ గ్రామీణ క్రీడా కారుల నైపుణ్యానికి, ఎదుగుదలకు కృషి చేస్తున్న జయశక్తి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహకులను తెదేపా సత్యవేడు పరిశీలకులు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం కబడ్డీ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, క్రీడాకారులను కలుసుకుని శుభాకాంక్షలు, శుభాశిస్సులు తెలియజేశారు. గ్రామీణ క్రీడా కారుల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామి ఇచ్చారు. అంతకు మునుపు చంద్రశేఖర్ నాయుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, టోర్నమెంట్ నిర్వాహక వ్యవస్థాపనకు కారణమైన వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. టోర్నమెంట్ నిర్వాహకులు చంద్రశేఖర్ నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎండి.కుమార్, నెల్సన్ మండేలా, నాగరాజ్ ,సుబ్రహ్మణ్యం, రాము, ఎస్ఐ సునీల్ నాయకులు, కార్యకర్తలు, క్రీడా కారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## విద్యార్థి విజయానికి పేదరికం అవరోధం కాదు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పినాక ప్రజా సాధికార ట్రస్ట్ ఆధ్వర్యంలో పలమనేరు శ్రీవాణి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస నైపుణ్య తరగతులు,పోటీ పరీక్షలలో విజయ సాధన శిక్షణా కార్యక్రమంలో పెద్ద పంజాణి ఎంపీడీఓ, రచయిత, కవి, రాష్ట్ర తెలుగు భాషా పురస్కార గ్రహీత పలమనేరు బాలాజీ పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన నైపుణ్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ఐఆర్ఎస్ అధికారి యాదగిరి ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉచిత ఆంగ్ల భాషాశిక్షణా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన శిక్షణా తరగతులలో బాలాజీ పాల్గొని విద్యార్థి దశ నుండి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడానికి విద్యార్థులు అలవర్చుకోవాల్సిన అంశాలను తెలియజేశారు. పేదరికం విద్యార్థులకు అవరోధం కాదని, క్రమశిక్షణతో ఉత్తమమైన అలవాట్లతో మంచి నడవడికతో క్రమశిక్షణతో అధ్యయనంతో కూడిన విద్య విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుండి పాఠ్యాంశాలకు సంబంధించి ఏమి తెలియదు ముందుక విద్యార్థులు అది తెలుసుకోవాలని తెలియని విషయాలను ఒప్పుకోవాలని తెలియని విషయాలను తెలుసుకోవాలని ఇప్పటివరకు నేర్చుకోకుండా వదిలేసిన విషయాలను నేర్చుకోవాలని వేగంగా చదవటం అలవాటుచేసుకోవాలని,యోగ,ధ్యానం ద్వారా జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామీణ ప్రాంతాలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్స్ సుబ్రహ్మణ్యం, రేష్మ, కోర్సు డైరెక్టర్ గజేంద్ర, జయశ్రీలు పాల్గొన్నారు.



## రేషన్ దుకాణాలు పునఃప్రారంభం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రతి నెలా 1తేది నుండి 15తేది వరకు లబ్ధిదారులకు అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులను తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాలను పునఃప్రారంభించడం జరిగిందని తెదేపా సత్యవేడు పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఆయన నాగలాపురం మండలంలోని వెల్లూరు దళితవాడలో డీలర్ సరస రేషన్ దుకాణం నెం.24 ను స్థానిక నేతలతో కలిసి పునః ప్రారంభించారు. అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు రేషన్ సరుకులును చంద్రశేఖర్ నాయుడు స్వయంగా పంపిణీ చేశారు. స్థానిక నాయకులు, పెద్దలు, చంద్రశేఖర్ నాయుడును, సీనియర్ నాయకులను శాలువాతో సత్కరించి వందనములు తెలిపారు. చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనలో రేషన్ దుకాణాల పునఃప్రారంభం అపూర్వ ఘట్టంగా పేర్కొన్నారు. నిరుపేద లబ్ధిదారుల కష్టాలను తెలుసుకుని, వారికనుగుణంగా రేషన్ దుకాణాలను నడపటం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల సంక్షేమం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమౌతుందని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సహస్రశీర్ష పురుషఃనికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)

గల వెండి భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని తిరుమల శ్రీవారి ఆలయానికి కానుకగా సమర్పించారు. పల్లవరాణి కానుకకు సంబంధించిన ఈ శాసనం ఆలయ మొదటి ప్రాకారంలోని విమాన వేంకటేశ్వరుని విగ్రహం కింది భాగంలో గోడపైన కనిపిస్తుంది. ఆగమం ప్రకారం భోగ శ్రీనివాసమూర్తిని కౌతుకమూర్తి అని, మనవాళ పెరుమాళ్ అని కూడా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సంక్షేమ పాలన ప్రజారంజకంగా సాగుతోంది

**నారాయణవనంలో చౌకదుకాణం పునఃప్రారంభం**
**ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా**
**సత్యవేడు తెదేపా పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు**

**నారాయణవనం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్,ల సహకారంతో సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తామని ఆపార్టీ నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం నారాయనవనంలోని బీసి కాలనీలో చౌకదుకాణాన్ని చంద్రశేఖర్ నాయుడు పునఃప్రారంభించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రేషన్ సరుకులు అందించాలని సూచనలు అందజేశారు. మండల నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలన ప్రజారంజకంగా సాగుతోందన్నారు. సిఎం నిత్యం ప్రజల్లో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ప్రజా వేదిక ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నరని చెప్పారు. సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోషా ఇచ్చారు.



# వేరుశనగ విత్తనాలు పంపిణీకి సిద్ధం : ఇంచార్జ్ ఏడీఏ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఖరీఫ్-2025 సీజన్‌కు సంబంధించి ఇప్పటికే పలమనేరు వ్యవసాయ సబ్ డివిజన్ కు సంబంధించిన 7 మండలాల్లో 7075.2 క్వింటాళ్ళు 40 శాతం సబ్సిడీ పై వేరుశెనగ విత్తనం స్టాక్ అందుబాటులో ఉంచడమైనది. మండలాల వారిగా పలమనేరు కి 672 క్వింటాళ్ళు, బైరెడ్డిపల్లికి 1313.1 క్వింటాళ్ళు, వికోట కి 1346.4 క్వింటాళ్ళు, రామకుప్పంకి 1072.5 క్వింటాళ్ళు, శాంతిపురంకి 1403.1 క్వింటాళ్ళు, కుప్పంకి 848.7 క్వింటాళ్ళు, గుడిపల్లికి 419.4 క్వింటాళ్ళు విత్తన వేరుశెనగ అందుబాటులో ఉంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలలో క్వింటాళ్ల విత్తనాన్ని అందుబాటులో ఉంచడమైనది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక కేజీ వేరుశనగ కె-6 రకము పూర్తి ధర 93 రూపాయలు కాగా రాయితీ 37.20 రూపాయలు పోను రైతు చెల్లించవలసినది. 55.80 రూపాయలు. అనగా ఒక బస్తా 30 కేజీలు పూర్తి ధర 2790 రూపాయలు రాయితీ 1,116 రూపాయలు పోను 1674 రూపాయలు రైతు చెల్లించాలి. జూన్ 4వ తేదీ నుంచి రైతు భరోసా కేంద్రాలలో విత్తనం కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దీనికిగాను పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ నెంబరు రైతు తీసుకురావాలి. ఒక రైతుకు ఒక బస్తా మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. తీసుకున్న ప్రతి ఒక్క రైతు,వేరుశెనగ పంట తప్పని సరిగా సాగు చేస్తామని ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి. సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా పొలంలో వేసి వేరుశెనగ సాగు విస్తీర్ణం పెరిగేలా సహకరించాలి. తద్వారా వ్యవసాయ శాఖ నుండి మండల జీవీఏ, పెంచి అభివృద్ధికి సహకరించాలని రైతులను కోరడమైనదని పలమనేరు ఇంచార్జ్, ఏడిఏ, వి.గీత కుమారి, ఎంఏఓ సంధ్య తెలిపారు.





# 4న వెన్నుపోటు దినంగా పాటిద్దాం : మాజీమంత్రి ఆర్.కె.రోజా

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పట్టణం టవర్‌క్లాక్ కూడలి వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి, ప్రకటించిన పథకాలను అటకెక్కించి, ప్రజలకు "వెన్నుపోటు" పొడిచిన ప్రభుత్వ విదానానికి నిరసన వ్యక్తం చేద్దాం. ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్ని మభ్యపెట్టి, గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయకుండా ప్రజల్ని "వెన్నుపోటు" పొడిచిన చంద్రబాబు ప్రభుత్వ మోసపూరిత విధానానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, నియోజకవర్గ కేంద్రాల్లో "నిరసన కార్యక్రమాలు" చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు "జూన్ 4న వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. జనన్న పిలుపు మేరకు మన నియోజకవర్గ కేంద్రమైన నగరి పట్టణంలోని టవర్ క్లాక్ కూడలి వద్ద జూన్ 4 బుదవారం నాడు జరిగే నిరసన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతుంది. నగరి నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంస్థల సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా పిలుపు నిచ్చారు.



## వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌ఖుమార్ విడుదల చేశారు. ఆదివారం ఉదయం క్యాంపు కార్యాయలంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు రామ్మోహన్‌రావు తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసులు, అమరయ్యనాయుడు, ఇఓ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణ పరిధిలోని ఎగువ వీరారెడ్డి పల్లి వద్ద గుర్తు తెలియని వ్యక్తి(35)ని దారుణంగా హత్య చేశారు. ఆదివారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెలుగులోకి వచ్చింది. డిఎస్‌పి గీతాకుమారి ఆధ్వర్యంలో అక్కడకు చేరుకున్న సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ గోపాల్‌లు పరిశీలించారు. శనివారం రాత్రి ఆ వ్యక్తిని ఇనర్జన ప్రదేశం కావడంతో అక్కడకు తీసుకువచ్చి హత్య చేసి ఉంటారని పోలీసులు తెలిపారు. డాగ్ స్క్వాడ్‌ను రప్పించి పరిసరాలను జల్లెడ పట్టారు. అయితే సంఘటనపై ఎటువంటి క్లూ లభించలేదని తెల్సింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రేషన్ షాపులు ప్రారంభించిన టీడీపీ నాయకులు



**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదివారం టిడిపి మండల కన్వీనర్ మధు రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్‌రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, దయాకర్, మండల స్థాయి అధికారులు తాసిల్దార్ రామయ్య, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, వీఆర్వోలు కలిసి పాత పద్ధతిలోనే నూతనంగా రేషన్ షాపులను ప్రారంభించారు. తహసిల్దార్ రామయ్య మాట్లాడుతూ మండలంలోని 30 రేషన్ షాపులను ప్రారంభించడం జరిగిందన్నారు. 15 రోజులు రేషన్ నిత్యవసర సరుకులు రేషన్ షాపులోనే డీలర్లు ఇస్తారన్నారు, ఒకటో తేదీ నుండి 15 తేది వరకు వరకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషను సరుకులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జానకి రామ్‌రెడ్డి, అట్ల శ్రీహరి, పల్లాపల్లి వెంకటేశ్వర్లు ఎమ్మేటి పోలయ్య పాల్గొన్నారు.

## చౌక దుకాణాల వద్ద పండుగ వాతావరణం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డ్ పరిధిలో రేషన్ షాప్‌లో డీలర్స్ ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణి చేయడం జరిగింది. వికలాంగులు, వృద్దులకు వారి ఇంటికెళ్లి సరుకులను అందజేయడమైనది. అదేవిధంగా చౌక దుకాణాల వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు పండుగ వాతావరణం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్, సీనా, కూటమి నాయకులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రేషన్ షాపులు పునఃప్రారంభం



**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు ఇకపై రేషన్ ద్వారా నాణ్యమైన నిత్యావసర సరుకులనుపంపిణీ చేద్దామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిచ్చాటూరు, సత్యవేడు మండలాలలో పర్యటించి రేషన్ షాపుల పునఃప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పిచ్చాటూరు మండలం రామగిరి షాప్ నెం.3కి చేరుకొని ఎమ్మెల్యే చేరుకొని, తహశీల్దారు టీవీ సుబ్రమణ్యంతో కలిసి రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు.అనంతరం సత్యవేడు మండలంలోని దాసుకుప్పంకు చేరుకొని చౌక దుకాణాన్ని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లబ్ధిదారుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ ద్వారా అందించే నిత్యవసర వస్తువులు నాణ్యమైనవిగా ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, డీలర్లపై ఉందన్నారు. అలాగే ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులను పంపిణీ ని విధిగా చేపట్టాలేని ఎమ్మెల్యే సూచించారు. తమ పరిధిలోని 65 ఏళ్ళు పైబడిన వృద్ధులకు, ప్రత్యేక అవసరాల వారికి వారి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించాలన్నారు. ఇకపై రేషన్ ద్వారా పంపిణీ చేసే నిత్యావసర వస్తువులను ఎవరైనా అక్రమంగా తరలిస్తే కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు టీవీ సుబ్రమణ్యం, ఆర్ఐ సుధాకర్, ఏఎంసి మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20కి.మీ.వెళ్లి రేషన్ సరుకులు ఎలా తెచ్చుకోవాలి..?

**ప్రత్యామ్నాయం చూపాలని కోతలగుంట గ్రామస్తుల అభ్యర్థన**

**మళ్లీ రేషన్‌కు కష్టాలే..! : వైయస్సార్సీపీ నాయకులు**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తమ గ్రామం నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉండే ఈశ్వరవాక చౌక దుకాణానికి వెళ్ళి రేషన్ సరుకులు తెచ్చుకోలేమని ప్రత్యామాయం చూపాలని చిట్టమూరు మండలం కోతలగుంట గ్రామస్తులు డిమాండ్ చేశారు.జూన్ 1 నుండి కూటమి ప్రభుత్వం పాత పద్ధతిలో డీలర్ల ద్వారా రేషన్ పంపిణీ చేపడుతున్న నేపథ్యంలో కోతలగుంట గ్రామస్తులు పైవిధంగా స్పందించారు.రేషన్ తీసుకోవడంలో తమ గ్రామానికున్న ప్రత్యేక ఇబ్బందులను గుర్తెరిగి, ప్రభుత్వం,పాలకులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేపట్టాలన్నారు.

**మళ్లీ రేషన్‌కు కష్టాలే.. వైకాపా...** నాడు జగన్ ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణను చేపట్టి ఎండియు వాహనాలు ద్వారా కార్డుదారులకు రేషన్ సరుకులను నేరుగా ఇంటి వద్దకే అందించిందని,ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాత విధానాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దడంతో మళ్ళీ రేషన్‌కు కష్టాలు తప్పవని వైయస్సార్సీపి నాయకులు విమర్శించారు. ఈనెల 4వ తేదీ వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని ఆదివారం గూడూరులో మేరుగ మురళి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి చిట్టమూరు మండల నాయకులు పలువురు పై విధంగా స్పందించారు. రేషన్ సరుకుల కోసం గంటల తరబడి క్యూలైన్లో నిరీక్షించకుండా ఇంటి వద్దకే వాహనాల ద్వారా రేషన్ పంపిణీని ఆపేసిన ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా చర్యలున్నాయని పలువురు తప్పుపట్టారు. మండలంలోని కోతలగుంటతో పాటు పలు గ్రామాలకు 5 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో పలు చౌక దుకాణాలు ఉండడంతో రేషన్ సరుకులకు లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్ప దన్నారు. రేషన్ సరుకుల కోసం ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి లబ్ధిదారులకు మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థను చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థపై పాలకులకు పారదర్శకత, చిత్తశుద్ధి ఉండాలని మేజర్‌న్యూస్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, తిరుపతి జిల్లాప్రధాన కార్యదర్శి కామిరెడ్డి కస్తూరి రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య, ఈశ్వరవాక సచివాలయ మాజీ కన్వీనర్ వై.చెంచు పుట్టబాబులు ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ

**ఆరూరులో అట్టహాసంగా ప్రారంభించిన ఎంపీటీసీ భార్గవి నాయుడు**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పండుగ వాతావరణంలో పాత విధానంలో రేషన్ దుకాణాల వద్ద సరుకులను ఆరూరులో స్థానిక ఎంపీటీసీ ఆరూరు భార్గవినాయుడు ఆదివారం ప్రారంభించారు. స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సూచనల మేరకు తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆదేశాలతో స్థానిక సర్పంచ్ కాకి చెంగమ్మ, తెదేపా మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడులతో కలిసి అట్టహాసంగా రేషన్ సరుకులు పంపిణీని భార్గవి నాయుడు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మొబైల్ వాహనాల ద్వారా ఇంటింటికీ పంపిణీ అంటూ ఆర్భాటపు ప్రచారం చేసి కేవలం ఒక ప్రాంతంలోనే ఆ వాహనాలను నిలిపి అందజేసేవారన్నారు. వాహనాలు, డ్రైవర్ల ఖర్చులు తడిసి మోపడవడంతో పూర్తిస్థాయి లో అధ్యయనం చేసిన కూటమి ప్రభుత్వం లోటుపాట్లను గుర్తించి పాత పద్ధతిలోనే కార్డుదారులకు రేషన్ పంపిణీ చేపట్టిం దన్నారు. ప్రతినెల 15రోజులు పాటు డీలర్ నుంచి రేషన్ అందించే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఉదయం 8 గంటల నుంచి రేషన్ షాప్ డీలర్లు అందుబాటులో ఉంటారని వెల్లడించిన ఆమె దివ్యాంగులు, 65 ఏళ్లు దాటిన వృద్ధుల కు ఇంటి వద్దకే రేషన్ అందించనున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలందరూ హర్షిస్తూ, మద్దతు తెలపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ చెంగల్ రాయలు, వీఆర్వో శ్రీనివాసులు పాల్గొన్నారు.



## పేదలకు సరుకులు అందివ్వండంలో నిర్లక్ష్యం వద్దు : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** పేదలకు సరుకు లు పంపిణీ అలక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పట్టణంలోని పలు చౌక దుకాణా ల్లో సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వంలో చౌక దుకాణాల నుంచి ఉచితం బియ్యం సరుకులు బ్లాక్‌మార్కెట్‌కు తరలిపోయేవని దాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం వాహనాల స్థానంలో తిఇరగి పాత విధానం తీసు కొచ్చినట్లు తెలిపా రు. డీలర్లు సరుకు లు పంపిణీలో పారదర్శకత అవకతవకలకు తావు లేకుండా పంపిణీ చేయాలన్నారు. వికలాంగులు, వయోవృద్ధులు ఇంటి వద్దకే సరుకులు అందచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని దీన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని అన్ని వార్డుల్లో తెలుగుదేవం నాయకులు చౌక దుకాణాలను ప్రారంభించి సరుకులు అందచేశారు.



# తిరుమల కొండపైన కుట్రలు చేస్తున్న వైకాపా

**- దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదు**
**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రపంచప్రఖ్యాతిగాంచినటువంటి హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం పైన వైసిపి నాయకులు విషప్రచారం కుట్రలు చేస్తున్నారు. తిరుమల కొండలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడం లేదని వైసీపీ నాయకులను భక్తులు రూపంలో క్యూలైన్లో పంపించి సీఎం డౌన్ అని నినాదాలు చేస్తున్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న ఈ దుష్ప్రచారం విష ప్రచారం వలన తిరుమల పవిత్రత మంట కలుపుతుంది. అధికారం పోయింది అన్నటువంటి అంధకారం మదంతో తిరుమల పవిత్ర పుణ్య



క్షేత్రం పైన కూడా రాజకీయం చేస్తున్నారు. ఒక నెల క్రితం మాజీ టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి టీటీడీ గోశాలలో పశువులు మృతి చెందాయని అని చెప్పి పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేసి టిటిడి ప్రతిష్టను, హిందూ మతాన్ని అప్రతిష్టకాలు చేశారు. తీర తాను చేసిన ఆరోపణలు నిరూపిస్తానని సవాలు విసిరి తుస్సు మన్నారు.ఈ ఘటన మరవక ముందే, ఇప్పుడు తిరుమల కొండపైన భక్తులకు సౌకర్యాలు ఇవ్వడం లేదని.. కేవలం విఐపిలకే పెద్ద పీట వేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. క్యూ లైన్ లలో ఉన్న భక్తులందరికీ పాలు, అల్పాహారము, భోజనం, ఇతర వసతులన్నీ కల్పిస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం పైన టిటిడి పైన విష ప్రచారం చేస్తున్నారు. గతంలో పాలకులు మాదిరిగా విఐపిలకు అంత ప్రాధాన్యత లేకుండా ప్రస్తుతం సామాన్య భక్తులకి పెద్దపీట వేస్తూ, విఐపి దర్శనాల్లో కూడా మార్పులు తీసుకురావడం జరిగింది. ఈ విషయాన్ని మరిచిపోయి వైసిపి నాయకులు ఒక పద్ధతి ప్రకారం తిరుమలను తమ రాజకీయలకి అడ్డంగా వాడుకుంటున్నారు. ఈ విధంగా వెంకటేశ్వర స్వామితో రాజకీయాలు చేసిన వారు ఎవరు బాగుపడింది లేదన్న విషయాన్ని వైసిపి నాయకులు గుర్తుపెట్టుకోవాలి. ఈ సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, తవనంపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్ పాల్గొన్నారు.

## పసుపులేటి హరి ప్రసాద్‌కు చంద్రశేఖర్ శుభాకాంక్షలు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు జనసేన నేత చంద్రశేఖర్. ఈ మేరకు ఆదివారం ఆయన తిరుపతిలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చాలందించి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఉలోపేతానికి అహర్నిశలు కృషిచేసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సేవలను గుర్తించి, ఆయనకు ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించడం శుభ పరిణామమన్నారు.



## తిరుమలలో ప్రక్షాళన చేసి ఎన్నో మార్పులు తీసుకొచ్చాం...

**- టీటీడీ పాలక మండలి సభ్యులు వైద్యం శాంతారాం, నరేష్ కుమార్**



**తిరుపతి ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** తాము టీటీడీ పాలకమండలి సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరుమలలో అవినీతి అక్రమాలను ప్రక్షాళన చేసి అనేక మార్పులు తీసుకొచ్చామని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు వైద్యం శాంతారాం నరేష్ కుమార్ లు తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యం శాంతారాం, నరేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు సకాలంలో శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్యూ లైన్ లలో కూడా భక్తులకు ఆల్పాహారంతో పాటు పాలు ఇతర ఆహార పదార్థాలు సకాలంలో అందజేస్తున్నామని గుర్తు చేశారు. కాకినాడకు చెందిన వైసిపి నాయకుడు పథకం ప్రకారం భక్తులు మనోభావాలు దెబ్బతీసేలా నినాదాలు చేశారని ఇదంతా వైసిపి పెద్దల కనుసనల్లో జరుగుతోందని పేర్కొన్నారు. క్యూలైన్లలో రద్దీ ఎక్కువగా ఉన్న రోజులలో టీటీడీ చైర్మన్ తో పాటు తాము ఈవో అదనపు ఈవోలు వెళ్లి భక్తుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించే దిశగా చొరవ చూపుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో తిరుమలలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని, భక్తులకు సులభతరంగా శ్రీవారి దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. తిరుమలలో ఎలాంటి మైనస్ కనపడకపోవడంతోనే హిందువుల మనోభావాలు దెబ్బతీసేందుకు వైసిపి టార్గెట్గా పెట్టుకుందని ఆరోపించారు. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమలలో 2000 మంది నిఘా నేత్రాలు తమకు అనుకూలంగా ఉన్నారని చెప్పడం వెనుక పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వైకుంఠ ఏకాదశి ముందు రోజు తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో కూడా వైసిపి హస్తం ఉందనే అనుమానం కలుగుతోందన్నారు. గోశాలలో గోవుల మరణాలపై కరుణాకర్ రెడ్డి దుష్ప్రచారం చేశారని, రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆలయాలు ధ్వంసం చేసి విగ్రహాలను పగలకొట్టి ఆలయాల రథాలను పగలగొట్టారని ఆరోపించారు. వైసీపీ నాయకులు ఎందుకు తిరుమలను టార్గెట్ చేశారని ప్రశ్నించారు. తమ టిటిడి పాలక మండలి లో అవినీతి జరిగి ఉంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి నిరూపించాలని సవాల్ విసిరారు. ఈశ్వర స్వామి తో పరాచకాలు ఆడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## రేషన్ షాపుల్లో కార్డు దారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- రాష్ట్ర ఏపీఎస్ ఆర్‌టీసీ వైస్ చైర్మన్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రేషన్ షాపుల్లో కార్డు దారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ పి ఎస్.ముని రత్నం తెలిపారు. జూన్ 1 నుండి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ 9,10,5 షాపుల్లో రేషన్ పంపిణీ రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగాప్రజా పంపిణీ వ్యవస్థ (పి డి ఎస్) ద్వారా జూన్ 1వ తేదీ నుండి రేషన్ పంపిణీని రేషన్ షాపుల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ షాప్ ఎదుట నీటి సౌకర్యము కూర్చునే దానికి చైర్లు వేసి లబ్ధిదారులకు మంచి మర్యాద ఇవ్వవలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షుడు రాజకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, కుప్పం తాసిల్దార్ చిట్టిబాబులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు పంపిణీ చేసిన ఆర్డీఓ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రభుత్వ నిబంధనల మేరకు శ్రీకాళహస్తి ఆర్డిఓ భవన ప్రకాష్ రెడ్డి రేషన్ షాపు ప్రారంభించి పేదలకు సరుకులు పంపిణీ చేయడం జరిగింది. 32 వ వార్డులో రేషన్ షాపును శ్రీకాళహస్తి డివిజన్ ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి. శ్రీకాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పౌరసరఫరాల శాఖ నాదెండ్ల మనోహర్ సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతా రేషన్ షాపులు పున ప్రారంభించారని ప్రతినెలా ఒకటవ తారీఖు నుండి 15వ తారీకు వరకు ఉదయం ఎనిమిది గంటలు నుండి మధ్యాహ్నం 12 గంటలు వరకు. సాయంకాలం నాలుగు గంటలు నుండి 8. వరకు రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 65 సంవత్సరాలు నిండిన వారు. దివ్యాంగులు ఉన్నట్లయితే వారి ఇంటి వద్దకే సరుకులు అందించాలని సూచించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ గత వైయస్సార్సీపి ప్రభుత్వంలో వాహనాల ద్వారా ప్రజలకు సరుకులు అందిస్తామని చెప్పి ప్రజలకు బియ్యం అందించకుండా కాకినాడ పోర్టుకు పోయి వేల కోట్ల డబ్బులు జేబులో వేసుకున్నారని కాబట్టి అలాంటిది ఉండకూడదని అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యము కందిపప్పు, చక్కెర మొదలైన వస్తువులు రేషన్ షాప్ ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలరు ముని కుమార్. క్లస్టర్ ఇంచార్జ్ కంట రమేష్ , షఫీ, ఆర్మోగం, రమణ, రూకేష్, గిరి, మధు, గోపాల్ ,రాము, బత్తయ్య వెంకటేష్ , లబ్ధిదారులు పాల్గొన్నారు. 12 వవార్డు 15 వవార్డు. వివేక్ ,మస్తాన్ రేషన్ షాపులు ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి సరుకులు పంపిణీ చేస్తూ ప్రజలు దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలని సూచించటం జరిగింది.

## చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో రేషన్ బియ్యం పంపిణీ

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** మండలంలోని పాలూరు గ్రామపంచాయతీ పాలం తోపు గ్రామంలో ఆదివారం ఉమ్మడి ప్రభుత్వం అమలు చేసిన రేషన్ పంపిణీ కార్యక్రమంను ఎన్టీఆర్ చిత్రపటంలకు పూజ కార్యక్రమం నిర్వహించి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ప్రారంభించారు. గత ప్రభుత్వంలో వాహనాల ద్వారా బియ్యాన్ని సరఫరా చేయు చున్నారు. సక్రమంగా లబ్ధిదారులకు ఇవ్వడంలో విఫలమైనారు. ప్రభుత్వం లబ్ధిదారులకు రేషన్ సాపు డీలర్లకు నేరుగా సరఫరా చేయు విధంగా అమలు పరిచారు. నేరుగా లబ్ధిదారులు వచ్చి రేషన్ మరియు నిత్యవసర వస్తువులు డీలర్ల ద్వారా ఇచ్చుటకు అనుమతి ఇచ్చిన



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే అనారోగ్యంతో ఉన్న వికలాంగులకు, బెడ్ రెస్ట్ ఉన్న వారికి నేరుగా డీలర్ ద్వారా వారి ఇంటికే బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వము పేర్కొంది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, మండల రైతు అధ్యక్షులు సుధీర్, గ్రామ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రసాద్ వెంకటేష్, భవాని, తెలుగుదేశం పార్టీ నాయకులు లోకనాథ నాయుడు. దామోదరమొదలి, ప్రకాష్ కార్తవరరాయన్, కేశవులు, భాస్కర్, మల్లీశ్వర నాయుడు, మునస్వామి, సుధాకర్, జయరాం, నాగరాజు, జనసేన నాయకులు, జగదీష్ రాజా తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగారపు గోపి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ ప్రారంభించారు. ఆదివారం పూతలపట్టు మండలం, ఎస్.వి.సెట్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో ఎమ్మెల్యే టాస్ వేసి మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వహకులను ఉత్సాహ పరిచారు. క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరిగి ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహ పడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల టిడిపి అధ్యక్షులు దొరబాబు చౌదరి, తవణంపల్లె మండల క్లస్టర్ ఇంఛార్జ్ మోహన్ నాయుడ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ వివాదంలో తల్లిని, చెల్లిని చితకబాదిన తనయులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని చౌడేపల్లి కుమ్మరి వీధిలో కాపురం ఉంటున్న షాహిదా బి ఆమె కుమార్తెలు షామ మల్లికా లపై భూ వివాదంలో మాట మాట పెరిగి ఆదివారం తనయులు దాడికి పాల్పడ్డారు. దాడిలో తల్లి షాహిదాభి ఇద్దరు కుమార్తెలు గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు తెలియాల్సి ఉంది.



# రేషన్ దుకాణాల్లో బియ్యం అందుకోవడం పేదవాడి హక్కు

**– రేషన్ బియ్యం పంపిణీలో పాత విధానం ద్వారా పేదలకు ఊరట : ఎమ్మెల్యే మురళీమోహన్**

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గంలో రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ పండుగలా ప్రారంభమైంది. ఆదివారం పూతలపట్టులోని రేషన్ షాపులో ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ రేషన్ షాపు సరుకుల పంపిణీని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేసిన ఆయన, వికలాంగులు, వృద్దులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అమలుపై వృద్దులు, వికలాంగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ గత ప్రభుత్వ విధానాల వల్ల రేషన్ బియ్యం పంపిణీలో పేదలకు తీరని ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. ఎండియూ వాహనాల ద్వారా రాజకీయంగా లబ్ధి చేకూరేదని, వంద రూపాయల బియ్యం కోసం ఐదు వందల రూపాయల కూలీని పోగొట్టుకునే పరిస్థితిని తలెత్తింది అని అన్నారు. విఆర్వోలు లాగిన్ చేసే వరకూ రేషన్ ద్వారా సరుకులు పంపిణీ జరిగేది కాదన్నారు. దీని ద్వారా అధికారులకు, వాహన యజమానులకు, వాహన డీలర్స్ కు సమన్వయం లోపించడంతో పాటు గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడేదన్నారు. రేషన్ దుకాణాల్లో సరుకులు పాత విధానం ద్వారా గౌరవం ఉందని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పాత విధానంను అమలు చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఇది అధికారులకు భారం తగ్గించి సులభతరంగా ప్రజలు రేషన్ షాపుల్లో సరుకులు పొందే అవకాశం దక్కిందన్నారు. వృద్దులకు, వికలాంగులు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించే పద్దతిని రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించారన్నారు. ప్రతి నెల 1వ తారీఖు నుండి 15వ తారీఖు వరకూ రేషన్ దుకాణాల్లో సరుకులు పంపిణీ చేస్తారని, ఉదయం సాయంత్రం రేషన్ డీలర్స్ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. అంతే కాకుండా పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీలో గత పద్దతులను అవలంబించడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పూతలపట్టు తహసీల్దారు రమేష్ బాబు, సీఐ కృష్ణమోహన్, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల టిడిపి అధ్యక్షులు దొరబాబు చౌదరి, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, నాయకులు గుంటూరు మురళీ నాయుడు, హిమగిరినాయుడు, సురేంద్రనాయుడు, ఇంద్రసేన నాయుడు, చిరంజీవి నాయుడు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.






# టీటీడీ చైర్మన్‌ను కలిసిన డిప్యూటీ మేయర్

**: ఆర్.సి ముని కృష్ణ**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌ను ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడులు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమలలో ప్రతినిత్యం వైసిపి నాయకులు కొంతమంది తిరుమలను అపవిత్రం చేసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీ ఆర్ నాయుడును మెమొరండమ్ అందజేసి ఆర్సి మునికృష్ణ కోరారు. బిఆర్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్లి చర్చించి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పారు. టీటీడీ చైర్మన్ ను కలిసిన వారిలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రుద్రకోటి సదాశివం, సుబ్బు యాదవ్ ధనుంజయ్ హేమంత్ కుమార్‌లు ఉన్నారు.

## రాష్ట్ర గాండ్ల- తెలికుల సంక్షేమ సంఘం ద్వారా జిల్లా స్థాయి ప్రతిభకు పురస్కారాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా స్థాయిలో పదవ తరగతిలో 2025 ఫలితాలలో 587/600 గాండ్ల కులంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నెమళ్ళూరు కవితల కుమార్తె నెమళ్ళూరు హర్షిణి కి రాష్ట్ర గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం వారి ద్వారా ఘనంగా సత్కరించి బహుమతులు ప్రధానం చేశారు. ఆదివారం నెల్లూరు నగరంలో పరమేశ్వరి కళ్యాణ మండపంలో రాష్ట్రంలో పదో తరగతి, ఇంటర్ మీడియట్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన గాండ్ల కులానికిలి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు గాండ్ల–తెలికుల రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు అధ్యక్షన గ్రోసు గోపాలయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్ బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన నెమళ్ళూరు హర్షిణి కి మెడల్, బహుమతినిని అందించినవారు రాష్ట్ర సంఘం అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు ప్రముఖ సినిమా ఆర్టిస్ట్ బాలాజి రాష్ట్ర ప్రాధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు వంజవాకం గురుదశరథన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు. శ్రీకాళహస్తి గాండ్ల సంఘం అధ్యక్షులు బి ఆర్ రాజెంద్ర మెడల్. బహుమతులు ప్రధానం చేశారు.



## ఏఎస్ఐ రాజారావుకి సన్మానం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** పదవీ విరమణ పొందిన ట్రాఫిక్ ఏఎస్ఐ రాజారావును తిరుపతి ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ కన్వీనర్ బొడుగు మునిరాజా యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆయనకు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. రాజారావు ఆరోగ్యవంతమైన శేష జీవితాన్ని గడపాలని బొడుగు మునిరాజు యాదవ్ ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు కోశాధికారి మల్లికార్జున సభ్యులు రవి రాము, మురళి, కమల్, పలువురు ట్రావెల్స్ యజమానులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై వ్యక్తికి అస్వస్థత



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భీమగానిపల్లి పంచాయతీ గుట్టపల్లి గ్రామానికి చెందిన హనుమప్ప కుమారుడు జితేంద్ర (30) వ్యవసాయ పొలం వద్ద నెల్లి కాయలు కోస్తుండగా పింజరి పాము కాటేసింది జితేంద్ర కేకలు వేయడంతో వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు జితేంద్రను పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నారు.

## రేషన్ పంపిణీ చేసిన టీడీపీ నేతలు



పలమనేరు, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణి కార్యక్రమాన్ని గుండ్లపల్లి, దిగువకల్లాడు రేషన్ షాప్ లలో కొలమాసనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు, వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని డీలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గణేష్, మాజీ జడ్పిటిసి వెంకటరత్నం, మాజీ ఎంపీపీ భాస్కర్, మాజీ సర్పంచులు సెల్వరాజు, హేమసుందరం, యువ నాయకులు నరేష్, బాలచంద్రారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో నూతన విధానం ప్రారంభం

**– గ్రామ పంచాయతీలలో రేషన్ సరుకులు పంపిణీ చేసిన కూటమి నాయకులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా, కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రజల నిత్యావసరాలను మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీలో రాష్ట్రవ్యాప్తంగా నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. గతంలో మొబైల్ డెలివరీ యూనిట్ ద్వారా సరుకులపంపిణీలో ఎదురైన సమస్యలను సమీక్షించిన ప్రభుత్వం, ప్రజలకు ప్రయోజనం కలిగించేలా రేషన్ షాపుల నుంచే నేరుగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో కూటమి నాయకుల చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానాన్ని ప్రారంభించారు. ఇక నుండి రాష్ట్రవ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు సంబంధిత రేషన్ దుకాణాల్లోనే అందుబాటులో ఉంటాయి. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు షాపులు తెరిచి ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఒక ప్రకటనలో మాట్లాడుతూ "ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా రేషన్ పంపిణీ మరింత పారదర్శకంగా, సమర్థవం తంగా కొనసాగనుంది. వృద్ధులు, వికలాంగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డోర్ డెలివరీ విధానం అమలవుతున్నందుకు వారికీ ప్రత్యే క సౌలభ్యం కలుగుతుంది. ఎప్పటికప్పుడు మార్పులు తీసుకువచ్చిన మన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర సరుకులు జూన్ 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రేషన్ పంపిణీ చేపట్టడం జరిగిందని చుడా చైర్ పర్సన్ కటారి హేమలత తెలిపారు. ఆదివారం చిత్తూరు పట్టణం, కాజూరు సర్కిల్ నందు 20 వ డివిజన్ లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ పునః ప్రారంభోత్సవం సందర్భంగా చూడ చైర్ పర్సన్ ,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పౌర సరఫరాల శాఖ అధికారి శంకరన్, చిత్తూరు మండల రెవెన్యూ అధికారి చంద్ర శేఖర్ రెడ్డిలతో కలిసి కార్డుదారులకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా చూడా చైర్పర్సన్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చౌక దుకాణాలలో నిత్యవసర సరుకులు అందరికీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జూన్ 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రేషన్ పంపిణీని రేషన్ షాపుల ద్వారా రాష్ట్రమంతటా చౌక దుకాణాలలో సరుకుల పంపిణీ ని ప్రారంభించారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు, అనారోగ్యంతో మంచం మీద ఉన్నవారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిత్యవసర సరుకులను ఇంటి వద్దకే డీలర్లు 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 గం. నుండి 4 గం. లోపల రేషన్ సరుకులను పంపిణీ చేస్తారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ... ప్రజలకు అందించాల్సిన సరుకుల పంపిణీ లో గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.



సరుకుల పంపిణీ విధానం రెండు స్టేజిలుగా విభజించి నిత్యవసర సరుకులను నేరుగా సివిల్ సప్లైస్ గోడౌన్ లకు పంపిణీ తద్వారా కార్డుదారులకు ఎటువంటి సమస్యలు లేకుండా నేరుగా పంపిణీ చేయడం జరుగుతుందని, సమయపాలనతో ప్రతి కార్డుదారునికి నిత్యవసర సరుకులను అందించే విధంగా చౌక దుకాణాలు పునరుద్దించబడినాయని తెలిపారు. డిఎస్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి లబ్ధిదారునికి సరుకులు అందించాలని ముఖ్య ఉద్దేశంతో నిత్యవసర సరుకుల పంపిణీని రేషన్ షాపుల ద్వారా పునః ప్రారంభించారని తెలిపారు.చౌక దుకాణాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు డీలర్స్ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి సరుకులు అందించనున్నారని, దివ్యాంగులు, వయసు పై పడినవారికి మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వారి ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు అందిస్తారని, ఏదైనా అందుబాటులో ఉన్న చౌక దుకాణాలలో నిత్యవసర సరుకులు పొందవచ్చునని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్డుదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి రేషన్ షాపులో సరుకుల పంపిణీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి గ్రామంలో గల రేషన్ షాపులో రేషన్ సరుకుల పంపిణీని పెద్దపంజాణి తహసిల్దార్ అనిల్ కుమార్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాపులలో బియ్యం, సరుకుల పంపిణీని ఆదివారం ప్రారంభించారు. పెద్దపంజాణి గ్రామంలోని రేషన్ షాపులో బియ్యం, సరుకుల పంపిణీని స్థానిక నేతలతో కలిసి తహసిల్దార్ ప్రారంభించారు. రేషన్ షాపులలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన నిత్యవసర సరుకుల పంపిణీని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అనిల్ కుమార్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ సుజాత, స్థానిక టిడిపి సభ్యులు వేణుగోపాల్ నాయుడు, కృష్ణారెడ్డి , పెద్దపంజాణి గ్రామస్తులు, రేషన్ షాపు డీలర్‌తో పాటు రేషన్ సరుకుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముని సాయికి శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కొండ మిట్ట కుప్పు అంకయ్య కుమారుడు కుప్పు ముని సాయి అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి పూలమాలలు నివాళులర్పించిన శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంజూరు కృష్ణ, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్ మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్, అంజూరు వెంకీ,విజయ్ కుమార్ రెడ్డి, జయ కృష్ణారెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

## ప్రభుత్వ రేషన్ షాప్ పునః ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయితీ లోని అడవి ములకలపల్లి, చెక్కునత్తం గ్రామాల్లోని ప్రభుత్వ రేషన్ షాప్ ను పునః ప్రారంభించిన రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, మునిరత్నం, తిమ్మప్ప, బాలు,గణేష్, మాదేశ్, డీలర్ లు యువరాణి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ వేయించుకుని నిత్యావసర సరుకులు పంపిణీ చేయని రేషన్ డీలర్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని చింతల వీధి రేషన్ షాప్ నిర్వాహకుడు బాలాజీ 60 మంది లబ్ధిదారుల వద్ద బయోమెట్రిక్ తీసుకొని లబ్ధిదారులకు రేషన్ సరుకులు రేపు ఇస్తామని మోసం చేస్తున్నాడని వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసు కోవాలని పట్టణ ఏఐటీయూసీ కార్యదర్శి వెంకటరమణా రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి రామ్మూర్తి కోరారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయని రేషన్‌షాప్ నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిత్యవసర వస్తువులను వినియోగించుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చౌక దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వెదురుకుప్పం తహసిల్దారు బాబు కోరారు. ఆదివారం మండలంలోని పెరుమాళ్ళపల్లిలో చౌక దుకాణంలో నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో తహసిల్దారు మాట్లాడుతూ ఇకనుండి చౌక దుకాణాల ద్వారా కార్డుదారులు నిత్యవసర వస్తువులను పొందవలసి ఉంటుందని సూచించారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇదే రీతిలో మండలంలోని పలుచౌక దుకాణాల్లో ఆదివారం నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, యనమల మంద పంచాయతీలో నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరకాల కుప్పం స సుధాకర్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఎడ్యుకేషన్ కమిషనర్



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయరామరాజు ఐ.ఏ.ఎస్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.

# ఎస్వీయు స్థాపనలో నీలం సంజీవరెడ్డి కీలకపాత్ర

**-విసి ప్రొఫెసర్ సిహెచ్.అప్పారావు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాపనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.నీలం సంజీవరెడ్డి కీలక పాత్ర పోషించారని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్.అప్పారావు అన్నారు. ఆదివారం నీలం సంజీవరెడ్డి 29వ వర్ధంతిని పురస్కరించుకుని వర్సిటీ ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి రిజిస్ట్రార్ ఎం.భూపతి నాయుడుతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ.. 1954లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో నీలం సంజీవరెడ్డి విశ్వవిద్యాలయం స్థాపనకు కృషి చేయడం జరిగిందన్నారు. రాయలసీమ విద్యాభివృద్ధికి ఆయన దార్శనిక నాయకత్వం పూలబాట వేసిందని కొనియాడారు.అనంతరం రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ..నీలం సంజీవరెడ్డి ఆదర్శాలు,ప్రజాసేవ పట్ల అంకితభావం విశ్వవిద్యాలయానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు.ఆయన భారత రాష్ట్రపతి గానే కాకుండా ఎస్వీయూ అభివృద్ధి వెనుక మార్గదర్శక శక్తిగా కూడా చిరకాలం గుర్తుండిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీయూ మీడియా డీన్ ప్రొఫెసర్ పిసి.వెంకటేశ్వర్లు,ఇంజనీర్ ఇంచార్జ్ తాండవ కృష్ణ, ఇతర సిబ్బంది నీలం సంజీవరెడ్డి విగ్రహం ముందు పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులర్పించారు.

# హాకింగ్స్ స్కూల్ పైన దుష్ప్రచారం ఆపండి

- విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం మంచిది కాదు
- విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశంలో హాకింగ్స్ స్కూల్ ఛైర్మన్ హఫీజ్



**కుప్పం, మేజర్ న్యూస్:** గత వారం రోజులుగా కుప్పంలోని హాకింగ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ పై దుష్ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో స్కూల్ యాజమాన్యం తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు. కావాలనే హాకింగ్స్ స్కూల్ పై పనిగట్టుకుని కొంతమంది ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారని అలాంటి వారిపై చట్టపరంగా ముందుకువెళ్తామని కుప్పం హాకింగ్స్ స్కూల్ ఛైర్మన్ హఫీజ్ పేర్కొన్నారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో అన్ని చట్టప్రకారం ప్రభుత్వ అనుమతులతో నడుస్తోందని అన్నారు. తాము పాఠశాల ప్రారంభించినప్పుడు స్టేట్ బోర్డ్ అనుమతులు అన్ని వచ్చిన తరువాతే తరగతులు ప్రారంభించామని కానీ ఇప్పుడు పొంతన లేని విధంగా తమ పాఠశాలపై కక్ష సాధింపు చర్యలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో సిబిఎస్ కి వెళ్తామని స్టేట్ బోర్డ్ వద్దకు వెళితే ఎన్ఓసి ఇచ్చారని అప్పట్నుంచి సిబిఎస్ఇ సిలబస్ తోనే పాఠశాల నిర్వహిస్తున్నామని అన్నారు. తమను కావాలనే కుట్ర కోణంతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఉద్దేశంతో తాము గౌరవ హైకోర్టు ని ఆశ్రయించామని, విచారించిన అధికారులు ఇచ్చిన నోటీస్ ని డిస్మిస్ చేయడమే కాకుండాఇందుకు సంబంధించిన పూర్తి వివరణ ఇవ్వాలని అధికారులను గౌరవ హైకోర్టు ఆదేశించినట్టు తెలిపారు. తమ పాఠశాల 1నుండి 12 తరగతుల వరకు సిబిఎస్సి ద్వారా పాఠశాల నిర్వహించుకోవచ్చని ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఈ తీర్పుతో న్యాయం మీద మరింత గౌరవం పెరిగిందని హఫీజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకింగ్స్ డైరెక్టర్లు షబ్బీర్ రఫిక్,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలో చేరాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎర్రగుడిపాడు గిరిజన కాలనీలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని బాలలను సంరక్షించి విద్యార్థులను ప్రతి ఒక్కరిని బడికి పంపి వారి అభ్యున్నతకు హక్కులు సంరక్షణకు పాటుపడాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు కొందరు ప్రాథమిక స్థాయిలోని బడిమానిస్తున్నారు కనుక తల్లిదండ్రులు శ్రద్ధ వహించి పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ఉచిత మధ్యాహ్న భోజనం పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ స్కాలర్షిప్లు ఉపయోగించుకుని పిల్లలు ఉన్నత స్థాయిని చేరుకోవాలని కోరారు. బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని తల్లిదండ్రులను కోరారు. బడి ఈడు పిల్లలను అందరిని బడిలో చేర్పించి బాలలు అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలలు సంఘం ప్రతినిధులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** శివాలయం వీధిలో ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ అందిస్తున్న నిత్యవసర వస్తువులు వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గంగాధర నెల్లూరు నియోజకవర్గం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు డా.వి. ఎం. థామస్ సూచనల మేరకు కార్వేటినగరం మండలం కార్వేటినగరం టౌన్ మండపం వీధిలో, బౌండ్ వీధిలో ఉన్న గవర్నమెంట్ రేషన్ షాపును తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు వాసుదేవరెడ్డి దాసరి గణేష్ గోవింద స్వామి, చంద్రయ్య, నడిపి రెడ్డి, నరేష్, ధర్మయ్య, మురళి చంద్రయ్య అసలు గోపాల్‌శెట్టి, ఉమ్మిడిగణేష్, లబ్ధిదారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి జనసేన మండల అధ్యక్షుడు విరుపాక్షి ఎం ఆర్ ఓ రాము ఆధ్వర్యంలో ఆదివారం మాగాండ్లపల్లి పంచాయతీ మంగళం పంచాయతీ రేషన్ షాపులలో లబ్ధిదారులకుసరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి హరి నాయక్ కార్యదర్శులు శ్రీనివాసులు బాలాజీ నాయక్ నాగరాజు నాయక్ మురళి పవన్ నాయక్ బొట్టు శీను పెద్ద సంఖ్యలో టిడిపి జనసేన బిజెపి నాయకులు వి ఆర్ ఓ లు గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**గుడిపాల, మేజర్‌న్యూస్:** కమ్మ తిమ్మయ్య పల్లె ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు 2000-2001 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణంలో ఆదివారం కలుసుకోవడం జరిగింది. పాఠశాల ఆవరణమంతా పండగ వాతావరణంలో సంచరించింది. 2000-2001 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఒకే చోట కలవడం జరిగింది. ఈ సందర్భంగా 24సంవత్సరాల ముందు తాము చదువుకుంటున్నప్పుడు ఏర్పడ్డ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ చదువుకున్న పాఠశాలను తమకు విద్యార్థులు నేర్పిన గురువులకు అభినందనలు తెలిపారు. పాఠశాలకు కావాల్సిన విద్యాసామాగ్రిని, కంప్యూటర్లు క్రీడా సామాగ్రిని తమ వంతు సహాయంగా అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మేము చదువుతున్న విద్యార్థులు పాఠశాల ఆవరణంలో కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కిరణ్ కుమార్ తెలిపారు. క్రమశిక్షణ విద్యార్థి దశ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టు తాసిల్దార్ పద్మావతి, అంకయ్య పేర్కొన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలో అంకయ్య చేతుల మీదుగా తాసిల్దార్ ఆధ్వర్యంలో రేషన్ సరకుల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అంకయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేసేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రతి నెలా ఒకటో తేది నుండి 15 తేది వరకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు.. ఇలా రోజుకి ఎనిమిది గంటలు చొప్పున 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా సరకుల పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి , విఆర్ఓ మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రజలకు మేలు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** కూటమి పాలనలో ప్రజలకు మేలు కలుగుతోందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జల పూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆ క్రమంలో మండలంలోని పున్నేపల్లి, ఓజిలి , రాజుపాలెం, మానవాలి, ఆరిమేను పాడు, రాచపాళెం, గ్రద్దగుంట, మానమాల, పెదపరియం, పెదపరియ రాచపాళెం, బట్ల కనుపూరు, పలు గ్రామాల్లో విజయ్ కుమార్ పార్టీ నేతల అధ్వర్యంలో రేషన్ ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వం బియ్యాన్ని పూర్తిగా ఉచితంగా అందజేస్తారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు లబ్దిదారులకు నిత్యావసర వస్తువులు బియ్యం పంపిణీ చేస్తారని, ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు సరకుల పంపిణీ జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, అధికారులు , ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, రాజుపాలెం ఆయకట్టు ప్రెసిడెంట్ శ్రీపతి ఏడుకొండలు, పి. సురేందర్ రెడ్డి, ఎన్ .శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, మల్లికార్జున్ యాదవ్, మధు శేఖర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన దుర్యోధన వధ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో పాప సముద్రం, అడవి చేను, పిల్లారి కుప్పం వద్ద,వెలసిన ద్రౌపతి ధర్మరాజుల సమేత గుడి వద్ద 18 రోజుల మహాభారత యజ్ఞ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మహాభారతంలో చిట్ట చివరి ఘటం దుర్యోధన వధ ఘటన ద్వారా స్థానికులను కట్టిపడేసింది. ఉదయం ద్రౌపతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్యోధనుడు గంగమడుగులో దాక్కోవడం గుర్తించిన బీముడు మడుగుల నుండి లాక్కొని బయటకు తీసి యుద్ధాన్ని కళ్ళకు అతికినట్టుగా కళాకారులు నిరూపించారు. ఈ నాటక ప్రదర్శనను స్థానికులు తిలకించారు. భీకర పోరాట యుద్ధ సంఘటన స్థానికులను కట్టిపడేసింది. మట్టితో దుర్యోధన ప్రతిమను తయారు చేశారు. భీకర యుద్ధ పోరాటంలో దుర్యోధనుడు తనువు చాలించి నట్లు చిత్రీకరించారు. కళాకారుల నృత్య ప్రదర్శన స్థానికులను కట్టిపడేసింది. అనంతరం ధర్మరాజుల పట్టాభిషేకం సాంప్రదాయపరంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం నిర్వహిస్తారని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

## కన్నలి గ్రామంలో రేషన్ షాపు ప్రారంభం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం కన్నలి గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు ప్రకారం తెలుగుదేశం నేత కన్నలి ప్రతాప్ రెడ్డి రేషన్ బియ్యం షాపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు రేషన్ కార్డులు ప్రకారం రేషన్ బియ్యం. నిత్యావసరాలు సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేదలకు రేషన్ బియ్యం పంపిణీ :** తొట్టంబేడు మండలం బసవయ్య పాలెం గ్రామంలో రేషన్ షాప్ వద్ద రీ–ఓపెనింగ్ ద్వారా బియ్యం పంపిణీని శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు ప్రకారం తొట్టంబేడు మండలం నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు మునిరాజానాయుడు, వెంగటాచలం,. గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీకి చర్యలు

- రోజుకు 8 గంటలు..15 రోజులు అందుబాటులో దుకాణాలు
- 60 ఏళ్ళు నిండిన వృద్ధులు, వికలాంగులకు ఇళ్ళ వద్దకే రేషన్ సరకులు
- మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్ లు పేర్కొన్నారు.మున్సిపల్ పరిధిలోని డి.కే పల్లి వార్డు,పాతపేట 23, 24 వార్డు లో ఆదివారం రేషన్ షాపుల ద్వారా అత్యవసర సరుకులు పంపిణీ పునః ప్రారంభం పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేసేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా డీలర్లు పని చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలకు ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. కార్డుదారులకు డీలర్లు గౌరవంగా నిజాయితీతో కూడిన సేవలందించాలన్నారు. ప్రతి నెలా ఒకటో తేది నుండి 15 తేది వరకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు.. ఇలా రోజుకి ఎనిమిది గంటలు చొప్పున 15వ తేదీ వరకు రేషన్ షాపులు ద్వారా సరకుల పంపిణీ జరుగుతుందన్నారు. 60 ఏళ్ళు నిండిన వృద్ధులు, వికలాంగులకు మాత్రం వారి ఇళ్ళ వద్దకే రేషన్ సరకులు పంపిణీ అయ్యేలా డీలర్లకు ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా విచ్చేసిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం,మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్ లకు ప్రజాప్రతినిధులను స్థానిక ప్రజలు డీలర్లు పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. రేషన్ దుకాణాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ మణి, కౌన్సిలర్ కస్తూరి వేలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయంపై అవగాహన



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి రాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ యాత్రలో బాగంగా ఈ కార్యక్రమం ఆదివారం పూడి, ఇలగనూరు. కనపర్తి గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రాసి కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ డి శ్రీనివాసులు. ఐసిఏఆర్ పరిశోధనా సంస్థల శాస్త్రవేత్త డా సుమత్. సహాయ వ్యవసాయ సంచాలకులు, రమేష్ రెడ్డి. వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఈ దివ్య సుధ ,ఉద్యాన వన అధికారి పుష్ప లత, గ్రామ సహాయక వ్యవసాయ అధికారి రెడ్డి. శ్రీనివాసులు. రైతు సేవ కేంద్ర అధికారులు కళ్యాణి, చరణ్ పాల్గొని రైతులకు రైతులకు మహిళలకు రానున్న ఖరీఫ్ లో సాగు చేసే పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలు, ప్రధాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్ష ప్రాముఖ్యత. భూసార పరీక్ష పత్ర వినియోగం, వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన కోళ్ళ పెంపకం, గొర్రెల పెంపకం, పశుపోషణ. తోటలు పెంపకం ప్రకృతి వ్యవసాయం వ్యవసాయంలో డ్రోన్ ల వినియోగం మొదలైన అంశాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటలు బీమా ఉపయోగాలు గురించి వివరించారు. రాస్ కెవికె ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా కెవికె ద్వారా జరుగుతున్న పలు కార్యక్రమాలు, ప్రకృతి వ్యవసాయం ముఖ్య విషయం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమ ఉద్దేశం గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్. శ్రీనివాసులు సీనియర్ శాస్త్రవేత్త తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు నిందితుల అరెస్ట్
### రూ.లక్ష విలువ గల చోరీ సొత్తు స్వాధీనం



**నగరి, మేజర్‌న్యూస్:** నివాస గృహాలు, వ్యవసాయ భూములలో మోటార్ దొంగతనాలు చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్దనుంచి లక్ష రూపాయలు విలువ గల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు ఆదేశాల మేరకు నగరి సబ్–డివిజన్ పరిధిలో డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్, నగరి ఇన్స్పెక్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో సబ్–డివిజన్ పరిధిలో జరిగిన నివాస గృహాలలో జరిగిన దొంగతనాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. చుట్టు పక్కల పాత నేరస్తులతో పాటు, అనుమానితుల పైన ప్రత్యేక నిఘా పెట్టారు. ఆదివారం మధ్యాహ్నం 01 గంటలకు నగరి సబ్–ఇన్స్పెక్టర్ విజయ నాయక్‌కి రాబడిన సమాచారం మేరకు, నగరి మున్సిపాలిటీ, ఏకాంబరకుప్పం రైల్వే స్టేషన్ వద్ద ఇద్దరు వ్యక్తులు పై అనుమానంతో ఎస్ఐ, సిబ్బంది ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా నగరి టౌన్, పుదుపేట చెందిన లేట్ క్రిష్ణన్ కుమారుడు రాజేష్, రాజా కుమారుడు జాన్సన్ ఇరువురు కలిసి నగరి టౌన్ చిదంబర నగర్ నందు, పద్మావతి నగర్ నందు రాత్రి పూట తాళం వేసి వున్న ఇంట్లోకి చొరబడి వెండి సామాన్లు, డబ్బులు మోటార్, ఇతర వస్తువులు దొంగలించినట్లు, ఎస్ఆర్‌పురం మండలం, కొత్త పల్లి మిట్ట వద్ద వ్యవసాయ భూములలో అమర్చిన బోరు మోటార్ లను దొంగలించినట్లు నిర్ధారించడమైనది. వారి వద్ద నుండి చోరీ చేసిన 370 గ్రాముల బరువు గల వెండి వస్తువులు, ఒక గ్యాస్ సిలిండర్లు, ఒక ఫ్యాన్ మూడు వ్యవసాయ బోరు మోటార్‌లు మొత్తం విలువ సుమారు ఒక లక్ష రూపాయల విలువ గల చోరీ సొత్తుని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందు పై ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి నగరి కోర్టు నందు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగ మెజిస్ట్రేట్ వారు ఇరువురికీ 14 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. ఈ కేసులో ప్రతిభ కనపరచిన సిబ్బంది పోలీసు కానిస్టేబుల్ గజేంద్ర, అశోక్, సురేష్, గోపి, రమేష్ లను అభినందించడమైనది.

## వేణుంబాకులో ఉచిత వైద్య శిబిరం



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వేణుంబాకు గ్రామంలో ఆది వారం నాయుడుపేటకు చెందిన ఎస్ఎస్.వి డయాబెటిక్ జనరల్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామంలోని షుగర్, బిపి, ఇతర వ్యాధులు ఉన్నవారు, వైద్య పరీక్షలను, నిర్వహించుకొని ఉచితంగా వారి వారి వ్యాధులకు సంబంధించిన మందులను తీసుకోవడం జరిగింది, షుగర్ వ్యాధిగ్రస్తులు, ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాలి అన్న విషయంపై డాక్టర్ యస్.ప్రియాంక రెడ్డి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్. ఎస్వి హాస్పిటల్ కి సంబంధించిన వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పున ప్రారంభం



**తడ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పౌర సరఫరాల శాఖామంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జూన్ 1 నుండి రేషన్ షాపుల్లో రేషన్ సరుకులు పునః ప్రారంభ కార్యక్రమాన్ని తడ మండలం మాంబట్టు పంచాయతీలోని షాపు నెంబర్ 12 లో తడ తహసీల్దార్ టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎండీయూ వాహనాలను రద్దు అయ్యాయని బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకే రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. రేషన్ డిపోల ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు. మాంబట్టు గ్రామంలోని తెల్ల రేషన్ కార్డ్ దారులకు ఉచిత బియ్యము, చక్కెర, సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# దొంగతనం చేస్తాం... దమ్ముంటే పట్టుకోండి



**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట ప్రకృతి సంపదను కాపాడాల్సిన ప్రభుత్వ శాఖల అధికారులు మీరు తవ్వి తరలించు కోపోండి... మేము చూస్తూ ఉండిపోతాం అంటూ గ్రావిల్ దొంగలతో చేతులు కలిపేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వానికి పైసా రాయల్టీ చెల్లించకుండా అడ్డుగోలుగా గ్రావిల్ తవ్వకాలు జరుపుతూ విలువైన గ్రావెల్స్ ను దొంగల ముఠా దర్జాగా తరలించుకో పోతుంది.ఈ చెరువులు ప్రభుత్వానికి సంబంధించినది అయినప్పటికీ రెవిన్యూ అధికారులు మాత్రం ఆ భూమి ఇరిగేషన్ సంబంధించింది అని చెబుతున్నారు. అక్కడ గ్రావెల్స్ దోపిడీ జరుగుతున్న విషయం రెవిన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులకు తెలిసిన కళ్ళుండి చూడడం లేదు. చెవులు ఉండి వినమ్ అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే సంపద ఇలా పగులు, రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా తవ్వకాలు జరిపి రహదారుల నిర్మాణాలు, రియల్ ఎస్టేట్, వెంచర్లకు, నూతన పెట్రోల్ బంకులకు, అదేవిధంగా కర్ణాటక కు, ఈ గ్రావిల్ దొంగలు దర్జాగా తరలించుకు పోతున్న తీరుపై ఆయా గ్రామాల ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వానికి పైసా కూడా చెల్లించకుండా ఇలా అడ్డుగోలుగా గ్రావెల్స్ తరలించుకో పోతుంటే అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదన్న ప్రశ్నలు వ్యక్తం చేస్తున్నారు. ఈ దోపిడీపై తాము అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వెనుక ముడుపుల ఒప్పందాలే కారణమని ఆరోపిస్తున్నారు.విలువైన గ్రావెల్స్ ఇలా తవ్వి తరలించక పోతుంటే అధికారులు కూడా చూసి చూడనట్లుగా మౌనం వహించడం అనేక విమర్శలకు దారితీస్తుంది. చెరువు యొక్క భూములను కాపాడాల్సిన అధికారులు కూడా ఇలా దొంగలతో చేతులు కలిపి గ్రావెల్స్ తరలింపుకు పరోక్షంగా పచ్చ జెండా ఊపడంపై దొంగలకు ఒకలా పేదలకు మరోలా అన్నట్లుగా ఉన్నాయని పలువురు వాపోతున్నారు. వి.కోట కీళ్లపల్లి చెరువు, ముదిమడుగు చెరువు, దాసార్లపల్లి చెరువు, పత్రపల్లి సమీపంలో ఉండే బాపన చెరువులను చెర పట్టిన గ్రావిల్ దొంగలు జె.సి.బిల సహాయముతో ట్రాక్టర్ల ఉపయోగించి సుమారుగా రోజుకు నాలుగు చెరువుల్లో కలిపి 500 వందల ట్రాక్టర్లు లోడ్లతో గ్రావెల్స్ ను తరలింపుకు వినియోగిస్తూ ఆ ప్రదేశంలో గ్రావిల్ జాతర అక్కడ జరుగుతున్నట్లుగా నిరూపిస్తున్నారు. ఈ దోపిడీ వ్యవహారంలో కొంతమంది పెద్దల హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తుంది.వారి అండ దండాల తోనే అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అందించి బరితెగింపుకు గ్రావెల్స్ దోపిడీ చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలో ప్రకృతి సంపద అక్రమంగా కొల్లుగొట్టుకొని పోతున్న తీరుపై ఇప్పటికే ప్రభుత్వంపై ఉన్న నమ్మకం ప్రజల్లో సన్నగిల్తున్న క్రమంలో ఇలాంటి దోపిడీదారులు బరితెగింపుగా వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వానికి మరింత చెడ్డ పేరు వస్తుందని పలువురు మేధావులు, రాజకీయ నాయకులు విశ్లేషకులు భావిస్తున్నారు.

# కోట్లు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బంది చేస్తున్నారని, ఆక్రమణ చేసిన వారిపై అధికారులు విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు. లేని పక్షంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆ గ్రామస్తులు చేరుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మేత పోరంబోకును కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తహసీల్దార్ పద్మావతి**

ఆరిమేనుపాడు గ్రామంలోని మొక్కలపాడు ప్రాంతంలో ఉన్న సర్వే నంబర్ 2లో ప్రభుత్వ భూములు ఆక్రమణపై ఓజిలి తహసీల్దార్ పద్మావతి ఫోన్లో వివరణ కోరగా. ఆమె మాట్లాడుతూ ఈ విషయమై సంబంధిత విఆర్ఓకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఎవరైనా ప్రభుత్వ భూములు, ఆక్రమించడం చట్టరీత్యా నేరం. భూముల ఆక్రమణపై పూర్తిస్థాయిలో విచారించి ఆ వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని క్రిమినల్ కేసులు నమోదు చేసి భూములను స్వాధీనం చేసుకుంటామని ఓజిలి తహసీల్దార్. పద్మావతి తెలియజేశారు. ఎవరైనా ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులో నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని కబ్జాకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

**ఆక్రమిత భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం: వీఆర్వో, తిరుపాల్**

ఆరిమేను పాడు గ్రామంలోని మొక్కలపాడు ప్రాంతంలో సర్వే నంబర్ 2లో ప్రభుత్వ భూముల ఆక్రమణకు గురైన విషయం తెలిసిందని ఈ విషయమై తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని వారి ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆరిమేను పాడు వీఆర్వో తిరుపాల్ తెలియజేశారు.



# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



ప్రతి సోమవారం జిల్లా కేంద్రం కలెక్టరేట్ నందు రెవిన్యూ డివిజన్, మండల కేంద్రాల లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు జిల్లా కలెక్టరేట్ తో పాటుగా డివిజన్, మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదికలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అందరు కలెక్టరేట్ నందు నిర్వహించే పీజీ ఆర్ ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం తప్పక హాజరు కావాలని తెలిపారు.

అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి **మీకోసం డాట్ ఏపీ డాట్ జిఓవి డాట్ ఇన్** వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:**

తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు ఏకాంతంగా జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆదివారం సాయంత్రం 5.30 - 8.00 గం.ల మధ్య శాస్త్రోక్తంగా అంకురార్పణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, సహస్రనామార్చన నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోనే సేనాధిపతి ఉత్సవం, ముఖ మండపంలో వేంచేపు, సమర్పణ, ఆస్థానం నిర్వహించారు. యాగశాలలో కార్యక్రమాల అనంతరం శాస్త్రోక్తంగా అంకురార్పణం చేపట్టారు.

**2న ధ్వజారోహణం...**

గోవిందరాజ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజైన జూన్ 02న సోమవారం ఉదయం 07.02 - 07.20 గం.లకు మధ్య మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఆలయ నేపథ్యం - గోవిందరాజ స్వామి వారి ఐశ్వర్యాభివృద్ధి కొరకు వారి యొక్క దక్షిణ పార్శ్వమునందు ఒక గుడిలో ఆండాళ్ అను గోదాదేవిని కూడా ప్రతిష్ట చేయించిరి. దేశాధిపతియగు యాదవ భూపాలుడు ఈ ఆలయ ప్రాంతమునకు "రామానుజపురం" అని నామ ధేయముంచి, శ్రీరామానుజాచార్యులవారి దివ్యాజ్ఞ మేరకు, గోవిందరాజ స్వామి వారికి, వేంకటేశ్వర స్వామివారి వలె, నిత్యోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాదులను చేయుచుండెను. తదుపరి నాటి నుండి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఉత్సవాలను క్రమంగా నిర్వహిస్తున్నారు. శ్రీగోవిందరాజస్వామి వారి ప్రాంగణంలో పార్థసారథిస్వామి వారి ఆలయం, కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, ఆండాళ్ అమ్మవారు, పుండరీకవల్లి (మహాలక్ష్మి) అమ్మవారు, సుదర్శన చక్రత్తాళ్వార్ సన్నిధి, భగవద్రామానుజులవారి సన్నిధి, తిరుమలనంబి, అనంతాళ్వారులు, ఆళ్వార్ల సన్నిధులు మున్నగు ఉప ఆలయాలు చోటు చేసుకున్నవి. అందువల్లే ఆలయాల సముదాయంగా శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయం ప్రధానంగా వెలిసియున్నది. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగనున్నాయి.

**వాహన సేవలు వివరాలు**

2వ తేదీ రాత్రి 07 గం.లకు పెద్ద శేష వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు. 3.06. 2025 - ఉ. చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం, 4.06. 2025 ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం, 05.06. 2025 - ఉ. కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 06.06. 2025 ఉ. మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహనం, 07.06. 2025 ఉ. హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం, 08.06. 2025 ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 09.06. 2025 - ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహనం, 10.06.2025 ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం, ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో కె. ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్‌లు శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## పాత్రికేయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వార్త దినపత్రిక రిపోర్టర్ సీ మెహర్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం నేత నాగమల్లి దుర్గాప్రసాద్. ఎన్ వినయ్ కుమార్‌లు మెహర్ కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అర్బన్ సి.ఐ పి.శంకరయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద యువతకు, వారి తల్లి తండ్రులకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు కుప్పం పట్టణమునందు చిన్నపిల్లలు ద్విచక్ర వాహనాలను నడిపిన వ్యక్తులను పట్టుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేసి వారికి ఎం.వి ఫైన్ వేయడమైందని తెలిపారు. కొంతమంది తమ పిల్లలకు మోటార్ బైక్‌లు ఇస్తున్నారని చెప్పారు. దీంతో వీరు నిబంధనలను ఉల్లంఘించటంతో పాటు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమన్నారు. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్‌ల కుటుంబసభ్యులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇక పై కుప్పం పట్టణంలో చిన్న పిల్లలు(మైనర్) ద్విచక్ర వాహనాలు నడిపిన యెడల వారి తల్లితండ్రుల పై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మర్రి శేఖర్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మర్రి శేఖర్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న గాయత్రి దేవి నగిరి మండలం చింతల పట్టెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బదిలీపై వెళ్లారు. శేఖర్ శాంతిపురం మండలం సోగాడ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## టీడీపీ నాయకులకు సన్మానం

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,



పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జూన్ 1 నుండి రేషన్ షాపులో రేషన్ సరుకులు పునః ప్రారంభ కార్యక్రమాన్ని ఆదివారం పాలూరు పంచాయతీలో చిత్తూరు టీడీపీ పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, చిత్తూరు రూరల్ మండల క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్‌లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు ప్రసాద్, వెంకటేష్‌లు ఇద్దరిని దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మోహన్‌రాజ్ మాట్లాడుతూ ఎండీయూ వాహనాలను రద్దు అయ్యాయని, బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకే రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. రేషన్ డిపోల ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రజలు ఈవిషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

## పండుగ వాతావరణంలో పౌర సరుకురాల పంపిణీ

**కుప్పం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం నాటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల పంపిణీ చౌక ధర దుకాణాలలో ప్రారంభమైంది. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో ఆదివారం ఉదయమే రేషన్ షాపుల వద్ద నిత్యవసర వస్తువులను లబ్ధిదారులకు అందించే ప్రక్రియ ప్రారంభించారు. ప్రతి రేషన్ షాపు వద్ద డీలర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానిక టిడిపి నాయకుల సమక్షంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. పట్టణ పరిధిలోని 7 8 వార్డుల రేషన్ షాప్ ల యందు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం చేతుల మీదుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, నిత్యవసర వస్తువుల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ లబ్ధిదారులకు వాహనాల బెడద తప్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ వాళ్ళ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షంగా వీక్షించడం జరిగిందన్నారు. ప్రజలకు ఆ కష్టాలు తొలగించాలని ఆనాడే రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఆ నిర్ణయాన్ని నేడు అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రేషన్ డీలర్లు తమ



షాపుల వద్ద లబ్ధిదారులను గౌరవించడంతో పాటు వారికి త్రాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని, పౌరసరఫరాల ద్వారా ప్రభుత్వం అందించే సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, పురపాలక సంఘం టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, నాయకులు ప్రతాప్ సింహ, రవి, మాణిక్యం, మురుగేష్, తిమ్మరాజు, రమేష్, కమలేష్, తదితరులతోపాటు తాసిల్దారు చిట్టిబాబు, ఆర్ ఐ వేణుగోపాల్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు అనుకూలంగా రేషన్ షాపులు

### - తెలుగుదేశం నేత గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం గుండేలగుంట పంచాయతీ విరుపాక్షపురం గ్రామంలో రేషన్ షాపును తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి మురళి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనలు మేరకు రాష్ట్రమంతట



రేషన్ షాపులు పునః ప్రారంభించాలని ఇక మీదట ప్రతినెల 1 వతేదీ నుండి 15 వ తేదీ వరకు ఉదయం 8. గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, అలాగే సాయంత్రం 4.గంటల నుండి 8 గంటల వరకు రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 65 సంవత్సరాలు వయసు నిండిన వారు వికలాంగులు ఉన్నట్లు అయితే వారి ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. గత వైయస్సార్సీపి ప్రభుత్వంలో వాహనాల ద్వారా ప్రజలకు సరుకులు అందిస్తామని చెప్పి , సరుకులు అందించకుండా కాకినాడ పోర్ట్ తరలించి వేలకోట్ల డబ్బులు జేబులు నింపుకున్నారని కాబట్టి అవినీతి ఉండకూడదని అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం, కందిపప్పు, చక్కెర, మొదలైన సరుకులు రేషన్ షాప్ ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలరు జయంతి, వాణిప్రియ, గ్రామ యువత నాయకులు రమేష్, సీనియర్ నాయకులు గోపాల్ యాదవ్, కాళయ్య, పాండు రెడ్డి, జ్ఞానమ్మ, సుబ్బమ్మ, నాగమ్మ, శంకరయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### - ఏపిఎస్ఆర్టీసి ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం

**కుప్పం, మేజర్‌న్యూస్:** యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఏపిఎస్ఆర్టీసి ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం పేర్కొన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జూన్ 21న జరగబోవు అంతర్జాతీయ యోగా దినాన్ని పురస్కరించుకొని కుప్పంలో యోగా వాలంటీర్స్ రిజిస్ట్రేషన్, సాధన కార్యక్రమం ఆదివారం ఎన్టీఆర్ స్పోర్ట్స్ స్టేడియంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నా రన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. వచ్చే నెల 21వ తేదీ వరకు యోగపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రోజూ ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏపిఎస్ఆర్టీసి ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం, డాక్టర్ బి.ఆర్ సురేష్, ఎక్స్ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ , జనరల్ సెక్రెటరీ ఆర్ముగం ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.





## క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన కృపా లక్ష్మి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కృపాలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్వేటి నగర మండల మైనారిటీ నాయకులు గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కృపా లక్ష్మిని విజయవాడలోని ఆమె స్వగృహంలో కార్వేటి నగరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృపాలక్ష్మికి పుష్పగుచ్చం అందించి సాలువాతో సన్మానించారు. జూన్ నెలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి పేరుమీద వైయస్సార్సీపి మైనారిటీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి మైనారిటీ నాయకులు తౌఫిర్ ఖాన్, రఫీ, ముస్తాక్, అమీనుల్లా, సమీర్, ఇర్షాద్ ఖాన్, మణి రెడ్డిలు పాల్గొన్నారు.